క్లుప్తంగా

ఆర్‌జీవీని కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు



రాంగోపాల్‌వర్మతో వైఎస్సార్ సీపీ నాయకులు

నాగులుప్పలపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జీవితంలో జరిగిన ముఖ్యమైన ఘట్టాల ఆధారంతో తెరకెక్కిన వ్యూహం చిత్రం విడుదల సందర్భంగా ఆ చిత్ర దర్శకుడు రాంగోపాల్‌వర్మను వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ నాయకులు బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. చిత్రం విజయవంతం కావాలని ఆకాక్షించినట్లు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనగంటి పిచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు మండలాల కన్వీనర్లు దుంపా చెంచిరెడ్డి, పోలవరపు శ్రీమన్నారాయణ తెలిపారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

హనుమంతునిపాడు: మండల పరిధిలోని మహమ్మందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జూన్‌లో బదిలీ పై వివిధ మండలాలకు వెళ్లిన ఉపాధ్యాయులు మణిరాజు, కె. నారాయణ, ఉమామహేశ్వరిలను పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఇంగ్లిష్ ఉపాధ్యాయులు మణిరాజు, సైన్సు ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, సోషల్ ఉపాధ్యాయుడు కె.నారాణలకు ముందుగా అభినందనలు తెలిపారు.

ఉత్తర ద్వారంలో ఆది దంపతుల దర్శనం

మార్కాపురం టౌన్: పట్టణంలోని మార్కండేశ్వరస్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులు ఉత్తర ద్వారంలో బుధవారం ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ కేశవరావు భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం అర్చకులు ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో అన్నాభిషేకం నిర్వహించారు. స్వామివారికి రుద్రాభిషేకాలు చేశారు.

వైభవంగా కాళహస్తీశ్వరుని గ్రామోత్సవం



కాళహస్తీశ్వరునికి అన్నాభిషేకం

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు గ్రామంలో జ్ఞాన ప్రసూనాంబ సమేత కాళహస్తీశ్వరస్వామి గ్రామోత్సవాన్ని బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా కాళహస్తీశ్వరస్వామికి ముందుగా అన్నాభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు వచ్చి దర్శనం చేసుకుని కొబ్బరికాయలు కొట్టారు. తదుపరి స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. పురవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

డబుల్, దొంగ ఓట్లను తొలగించండి

కనిగిరి రూరల్: నియోజకవర్గంలోని డబుల్, దొంగ ఓట్లను గుర్తించి పార్టీలకతీతంగా తొలగించాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విని బుధవారం పీసీపల్లి, కనిగిరి పార్టీ నాయకులతో వెళ్లి కలిశారు. నియోజకవర్గంలో పామూరు, పీసీపల్లి మండలాల్లో అత్యధికంగా డబుల్, త్రిపుల్ ఓట్లు ఉన్నాయని, వాటిని గుర్తించి పార్టీలకతీతంగా తొలగించాలని కోరారు. డబుల్ ఓట్లు ఉన్న వారు ఏ పార్టీ వారివైనా తీసివేయాలన్నారు. పీసీపల్లి మండలం గుదేవారిపాలెంలో సుమారు 270 ఓట్లు డబుల్ ఓట్లు ఉన్నాయని తెలిపారు. గుంటూరు, గుదేవారిపాలెం, బొమ్మిరెడ్డి పల్లి గ్రామాల్లో ఉన్నాయని సాక్ష్యాధారాలతో సహా ఓటర్ల జాబితాను అందచేశారు. ఓటర్ ఐడీ కార్డు, ఆధార్ కార్డు అడ్రస్ కూడా గుంటూరు నియోజకవర్గంలో ఉన్నాయని, మళ్లీ వారికి గుదేవారిపాలెంలో ఓటు ఎలా ఉంటుందని అడిగారు. కొందరు బీఎల్వోలు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. దీంతో స్పందించిన ఆర్డీఓ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. గుదేవారిపాలెం ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి పెట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఎస్ రంగనాయకులరెడ్డి, జి.బొర్రారెడ్డి, జెడ్పీటీసీ ఓకేరెడ్డి, చెరుకూరి సతీష్ చౌదరి పాల్గొన్నారు.

ఆటలతో ఆనందం, ఆరోగ్యం



కె.పల్లెపాలెంలో బ్యాటింగ్ చేస్తున్న కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి



చీమకుర్తి : క్రీడాకారులను అభినందిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు



గుండ్లాపల్లి పాఠశాలలో వాలీబాల్ ఆడుతున్న యువకులు

● ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి

కొత్తపట్నం: ఆటలు ఆడటం వలన సంతోషంతో పాటు ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో భాగంగా బుధవారం క్రికెట్ పోటీలను ఎంపీపీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. బ్యాటింగ్ చేసి ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో జనం ఎంతో బలంగా ఉంటారని, క్రీడల్లో ఉన్నత స్థితికి వెళ్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటలను ప్రోత్సహించడానికి, యువతలో ఆట నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఆటల్లో ఉత్సాహం కలిగిన వారంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం కొత్తపట్నం 1, 2 సచివాలయాల్లో 2 టీంలు, రంగాయపాలెం, కె.పల్లెపాలెం సచివాలయాల్లో ఆరు టీంలు మ్యాచ్‌లలో పాల్గొన్నట్లు తెలిపారు. వాటిలో నాలుగు టీమ్‌లు గెలుపొందాయని వెల్లడించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ ఏ బాలచెన్నయ్య, సర్పంచ్ విశ్వనాథపల్లి ఆనందరావు, మూడు జిల్లాల కార్మిక సంఘ అధ్యక్షుడు గొల్లపోతు నాగార్జున, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు మురళి, పంచాయతీ కార్యదర్శి మణిదీప్, నాంచార్లు, పీఈటీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చీమకుర్తి మండలంలో...

చీమకుర్తి: చీమకుర్తి మండలంలోని పలు సచివాలయాల పరిధిలో బుధవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహించారు. మంచికలపాడులో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో చీమలమర్రి జట్టు, బండ్లమూడిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో తొర్రగుడిపాడు జట్టు విజేతలుగా నిలిచాయి. ఆయా జట్లకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. ఎంపీడీఓ కే రాఘవేంద్ర, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మద్దిపాడు మండలంలో...

మద్దిపాడు: మండలంలోని 18 సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను బుధవారం విజయవంతంగా నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం ముందుగా వాలీబాల్, షటిల్, కబడ్డీ, ఖోఖో ఆటలు ఆడించారు. చివరిలో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. క్రీడాకారులు సచివాలయాల పరిధిలో తమ ప్రతిభను చూపడానికి ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు. గుండ్లాపల్లిలో బుధవారం వాలీబాల్ ఆటను యువకులు ఎంతో ఉత్సాహంగా ఆడారు. పలు గ్రామాల్లో ఆటలు కొనసాగుతున్నాయి. క్రికెట్‌కు ఎక్కువ టీములు వచ్చాయి. క్రికెట్ ఆడే యువకులకు షెడ్యూల్ వేసి వారిని ఆడించనున్నట్లు అధికారులు తెలిపారు. మండలస్థాయి అధికారులతో పాటు యువకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

హరిహరక్షేత్రంలో మండల పూజ

ఒంగోలు మెట్రో: స్థానిక మంగమూరు డొంకలో వేంచేసి ఉన్న శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి దేవస్థానంలో మండల దీక్ష పూజను ఆలయ ప్రధాన అర్చకుడు పరాంకుశం కేశవాచార్యులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం మంగళ ధ్వని, స్వామివారి సుప్రభాతం, విశ్వక్సేన పూజ, అయ్యప్ప స్వామికి విశేష ఆభరణ సేవ నిర్వహించారు. సాయంకాలం దీపారాధన, అర్చన హారతి పుణ్యాహం నివేదన, అవరోహణం పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు రంగస్వామి, చక్రవర్తి, సమీర్ కుమార్, నిర్వహించారు. కార్యక్రమంలో మాలధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అర్చక స్వామిచే వేద ఆశీర్వచనం అందుకున్నారు.



సువర్ణ తిరువాభరణ సేవలో అయ్యప్పస్వామి

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు



ఒంగోలులో రాజగోపురం వద్ద భక్తులకు దర్శనమిస్తున్న స్వామి, అమ్మవార్లు



ఉప్పుగుండూరు శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు, పాలకమండలి సభ్యులు

ఒంగోలు మెట్రో: మార్గశిర మాసంలో ఆరుద్ర నక్షత్రం ఉన్న రోజు శివ ముక్కోటిగా భక్తులు జరుపుకుంటారు. అందులో భాగంగా బుధవారం నగరంలోని కేశవస్వామిపేటలో కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో, కొత్తపట్నం బస్టాండ్ దగ్గర ఉన్న తూర్పుపాలెం శివాలయంలో, లాయర్‌పేట షిరిడీ సాయిబాబా మందిరంలో, అంజయ్య రోడ్డులోని కాశీవిశ్వేశ్వర దేవాలయంలో, సంతపేట షిరిడీ సాయిబాబా మందిరంలో ఆలయ అర్చకులు ప్రాతఃకాలమున మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామివారికి అన్నకుటోత్సవం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో పుష్పాలంకరణను సర్వాంగ సుందరంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను చక్కగా అలంకరించి ఆలయ రాజగోపురం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ హారతులతో భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు. కాశీవిశ్వేశ్వర స్వామి నగర ఉత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, కార్యనిర్వహణాధికారి రజనీకుమారి, పాలకమండలి సభ్యులు నేమ్మాని హరిప్రియాదేవి, కుర్రా ప్రసాదుబాబు, భక్తులు పాల్గొన్నారు.

ఉప్పుగుండూరు శివాలయంలో...

నాగులుప్పలపాడు: శివ ముక్కోటి సందర్భంగా ఉప్పుగుండూరు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో మీనిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో వేంచేసిన శివాలయంలో వేకువజాము నుంచే భక్తులు స్వామి ఆశీర్వాదం కోసం బారులుదీరారు. స్వామివారి గ్రామోత్సవం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ పూజారి సాయిశర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పెంట్యాల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు సాతులూరి సత్యం, రవి, గోనుగుంట బ్రహ్మం, బెల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డుకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎంపీపీ అంజిరెడ్డి, ఆనందరావు, గ్రామస్తులు

కె.పల్లెపాలెం (కొత్తపట్నం): రూ.2.75 కోట్లతో మంజూరైన ఆర్‌అండ్‌బీ సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, సర్పంచ్ విశ్వనాథపల్లి ఆనందరావు, మూడు జిల్లాల మత్స్యకార కార్మిక సంఘ అధ్యక్షుడు గొల్లబోతు నాగార్జున, గ్రామస్తులు బుధవారం టెంకాయలు కొట్టి భూమి పూజ చేశారు. కొత్తపట్నం నుంచి మార్కెట్ యార్డ్ మీదుగా కె.పల్లెపాలెం వరకు రూ.2.75 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరైంది. బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు సిమెంట్ డబుల్ రోడ్డు, కె.పల్లెపాలెంలో 300 మీటర్ల సిమెంట్ రోడ్డు, మిగతాది తారు రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. రెండు నెలల్లో రోడ్డు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ ఏ బాలచెన్నయ్య, నారాయణ, పార్టీ కె.పల్లెపాలెం గ్రామ అధ్యక్షుడు మురళి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పెద్దసింగు వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి మణిదీప్, వర్దన్, రత్తయ్య, నాంచార్లు, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ ఆర్ఐ వెంకట్, రోడ్డు ఇన్‌చార్జి నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల అందజేత



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

ఒంగోలు మెట్రో: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక డీఆర్‌ఆర్‌ఎం హైస్కూల్ గ్రౌండ్లో వారం రోజులుగా నిర్వహిస్తున్న యశ్వంత్ మెమోరియల్ క్రికెట్ కప్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. బహుమతుల పంపిణీ అనంతరం మారెళ్ల వెంకటేశ్వర్లు కాశీరత్తమ్మ సేవా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో 50 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మండవ మురళీకృష్ణ, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావులను స్పోర్ట్స్ కమిటీ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు చిక్కాల కిరణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు కాకుమాను సునీల్, కొప్పోల్ల విజయ్, సినీ నటుడు మస్తాన్‌రావు, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్, ఏజే సొల్యూషన్ ప్రియా, మండవ లావణ్య, కోచూరి శ్రీదేవి, సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్‌బాషా, ఎస్‌వీ షాపింగ్ మాల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పైరు పరిశీలన



పంట పొలాల్లో రైతులకు సూచనలు చేస్తున్న సుభాషిణి

కొత్తపట్నం: మండలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న పైర్లను ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ వారి ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వి.సుభాషిణి బుధవారం పరిశీలించారు. ముందుగా గుత్తికొండ జాన్సీలక్ష్మి పొలంలో ప్రయోగాత్మకంగా చేసిన మోడల్ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో సాగుచేస్తున్న శనగ, పొద్దు తిరుగుడు, అలసంద, గోరుచిక్కుడు, ధనియాలు పైర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటంతో పాటు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్నిచ్చే ప్రకృతి వ్యవసాయం ఇప్పుడు అందరికీ ఆమోదయోగ్యమైందన్నారు. గాదెపాలెం గ్రామంలో నీరు తక్కువయ్యే భూముల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పంట సాగు చేయడం, అందుకు కృషి చేస్తున్న రైతు సాధికార సంస్థ చర్యలు స్ఫూర్తిదాయకమన్నారు. భవిష్యత్‌లో ఎక్కువ మంది రైతులు ప్రకృతి వ్యవసాయంవైపు మొగ్గు చూపాలని కోరారు. ప్రకృతి సేద్యం ద్వారా సాగు చేసిన పంటలు తిన్నవారికి సంపూర్ణ ఆరోగ్యం దక్కుతుందన్నారు. తక్కువ వర్షాభావ పరిస్థితుల్లో పంటలు సాగుచేస్తున్న జాన్సీలక్ష్మిని అభినందించారు. అదే విధంగా ఏటీఎం మోడల్‌లో ఆకు కూరలు, కూరగాయల్లో ఆదాయం పొందిన రైతుల వివరాలడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు సంవత్సరం పొడువునా ఆదాయం పొందాలంటే ఇలాంటి మోడల్లో సాగుచేసుకోవాలని వివరించారు. మంచి ఆహారం తీసుకోవాలంటే ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన ధాన్యాన్ని తీసుకోవాలని సూచించారు. గాదెపాలెం, ఆలూరు, అల్లూరులో శనగ, మినుము వేసే రైతులంతా బీజామృతంతో విత్తనశుద్ధి చేయడం వలన తెగుళ్లను అరికట్టవచ్చన్నారు. అదే విధంగా పూర్తిగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు మంచి ధర పలుకుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది శ్రీకాంత్, మహేష్, మెంటార్స్, ఫార్మర్స్ సైంటిస్టులు, రైతులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

చీమకుర్తి: చీమకుర్తి మున్సిపాలిటీలో పనిచేసే పారిశుధ్య కార్మికులు జీతాలు పెంచాలంటూ రెండు రోజుల నుంచి ధర్నా చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ నాయకులు వారికి సంఘీభావం తెలిపారు.

అన్ని వ్యాధులకు వైద్యం అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

ఒంగోలు అర్బన్: ప్రభుత్వ పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ కింద అన్ని వ్యాధులకు వైద్య సేవలు అందించాలని పెన్షనర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం పులివెంకటరెడ్డి కాలనీలోని సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపఖజానా అధికారి జగన్నాథరావు, జిల్లా ఏటీఓ ఎలీషారాణి, ఎస్‌టీఓ రాజ్యలక్ష్మి, సంఘ నాయకులు బి.అంకిరెడ్డి, కె.సుబ్బారావు, జి.రామకోశ్వరరావు, శర్మ, కంచర్ల సుబ్బారావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భవానీ పడి పూజ



: పడిపూజలో పాల్గొన్న భవానీ స్వాములు

ఒంగోలు మెట్రో: స్థానిక మిలిటరీకాలనీ, యానాది సంఘం కాలనీలో పోలేరమ్మ, కనకదుర్గమ్మ అమ్మవార్ల ఆలయ ప్రాంగణంలో బుధవారం గురుస్వామి నాగూర్, కృష్ణ గురుస్వామి, శీను స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అమ్మవారి పడిపూజ నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు మాల వేసుకున్న మహిళా భవానీలతో అఖండ జ్యోతులతో దుర్గ అమ్మవారికి మంగళహారతులిచ్చారు. జ్యోతులతో అమ్మవారి ప్రాంగణంలో ఊరేగింపుగా తిరిగారు. కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంతదేవి, వైఎస్సార్ సీపీ నాయకుడు పెద్దిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, అర్చకులు రాము శర్మ, విజయ్, నాగూర్, నాగూర్‌బీ, స్థానిక భక్తులు, మాలధారులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న శ్రీదేవి, కోటేశ్వరరావు

కొత్తపట్నం: స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ వినియోగదారుల క్లబ్ గైడ్ సీహెచ్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి హెచ్‌ఎం శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ వినియోగదారుల గురించి విద్యార్థులకు వివిధ రకాల విషయాలను వివరించారు. ఉపాధ్యాయుడు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువు కొనేటప్పుడు దాని కాల పరిమితి చూసి కొనుగోలు చేయాలని సూచించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, శేషారావు, శరత్‌చంద్ర, ఉమామహేశ్వరి, షకీలా, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా కాశినాయన ఆరాధన మహోత్సవం



పూజలు చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో కాశినాయన 28వ ఆరాధన మహోత్సవం భక్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి స్త్రీలు తలంటు స్నానాలు చేసి ఆలయంలో గణపతి పూజ, కలశ పూజ, పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శత నామావళి పూజలు చేసి మంగళ హారతులిచ్చారు. భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. దాతల సహకారంతో అన్నదానం చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆరాధన మహోత్సవ కార్యక్రమానికి హాజరై కాశినాయనకు పూజలు చేశారు. పూజారి మణికంఠ శర్మ హారతులిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీశైలం బయల్దేరిన శివ భక్తులు

శివ మాల ధరించిన భక్తులు బుధవారం ఇరుముడితో శ్రీశైలం కాలి నడకతో బయల్దేరి వెళ్లారు. స్థానిక ఆనంద ఆశ్రమంలో గురువు ఇరుముడి కట్టారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హాజరై వారిని ఆశీర్వదించారు. భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, నూనె వెంకటరెడ్డి, షేక్ గఫార్, బత్తుల వెంకట సుబ్బయ్య, కాలూరి రమణయ్య, గొంగటి పోలిరెడ్డి, ఎగ్గోని కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు

చీమకుర్తి: ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను ఎంఈఓ-1, 2 వెంకటేశ్వరరెడ్డి, శివాజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం చీమకుర్తి మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సంఘం ఉపాధ్యాయులు జే యాకోబు, ఎం.శ్రీనివాసరావు, బీ ఏసుదాస్, రామిరెడ్డి, నాగేశ్వరరావు, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

30న చీమకుర్తి మున్సిపల్ సమావేశం

చీమకుర్తి: మున్సిపల్ పాలకవర్గ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 30వ తేదీ నిర్వహించనున్నట్లు కమిషనర్ షేక్ ఫజులుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.